

చాలా పార్టీలు వస్తుంటాయి..
## పోతుంటాయి
2

APTEL/2009/29308
స్నేహిత
# ఎక్స్‌ప్రెస్
నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

28-04-2026
మంగళవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 184
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్
FOLLOW:
https://epaper.expresstelugudaily.com



మహిళలకు రక్షణ కల్పించాలంటే..
## మత్తు పదార్థాలపై
# దృష్టి పెట్టాలి

ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదు

- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- డ్రగ్స్ మహమ్మారితో పంజాబ్ రాష్ట్రం నాశనం అయింది
- తెలంగాణలో స్కూల్స్ సమీపంలోని దుకాణాల్లో గంజాయి చాకలేట్లు అమ్మే పరిస్థితి
- వాటిపై ఉక్కుపాదం మోపేందుకు ఆపరేషన్ సేఫ్ స్కూల్ ప్రారంభించాం : సీఎం రేవంత్
- మహిళలు, చిన్నారుల భద్రతకు హైదరాబాద్ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

"సమాజంలో మహిళ లకు రక్షణ కల్పించాలంటే మత్తు పదార్థాలపై దృష్టి పె ట్టాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు స్పందన కార్యక్రమాన్ని హైదరాబా ద్ పోలీసుల ఏర్పాటు చేశారు. హాజరైన హాజరైన సీఎం రేవంత్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను ప్రారంభించారు. ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదని ఆయన తెలిపారు.

2

లోక్‌సభలో మా ఎంపీలే ఉంటే..
# రణరంగం సృష్టించేవాళ్లు

తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు

ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు


కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు

- రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలన్నారు
- కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు.. అది నా చిత్తశుద్ధి
- ప్రజా సమస్యలపై పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం
- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయింది
- తెలంగాణలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదు
- తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్


2

భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో
## ఇదో గొప్ప రోజు

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో ఇరుదేశాల అభివృద్ధి మరింత వేగవంతం
- రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు
- ప్రధాని నరేంద్ర మోడీ


2

జిల్లా కలెక్టర్లకు మరిన్ని
# బాధ్యతలు

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయనున్నాం

- అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలి
- పట్టణ ప్రాంతాల్లో జీ ప్లస్ వన్ పద్ధతిలో ఇండ్లను నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించాం
- భూ సర్వేతోనే వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది
- రాష్ట్రంలోని ఐదు మండలాలలో ప్రయోగాత్మకంగా సర్వే మ్యాపుతో రిజిస్ట్రేషన్ చేస్తున్నాం
- సాదా బైనామాలకు సంబంధించి వీలైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


2

## దక్షిణాది రాష్ట్రాలకు సెంటర్ పాయింట్‌గా హైదరాబాద్

- భారత్ ఫ్యూచర్ సిటీ కేంద్రంగా హైస్పీడ్ రైల్ కారిడార్ హబ్
- పుణె-ముంబయి-హైదరాబాద్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి
- పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలి
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

2


వాణిజ్య ఒప్పందం కారణంగా
# రైతులలో తీవ్ర అనిశ్చితి

- ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలతో రాష్ట్రాల స్వతంత్రతకు దెబ్బ
- దీంతో రాష్ట్రాలు తమ పంటల ప్రణాళికను సక్రమంగా రూపొందించలేకపోతున్నాయి
- ఇది వ్యవసాయ విధానాల బలహీనతకు దారితీస్తోంది
- రైతుల ప్రయోజనాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


2

విలేకరులు కావలెను
స్నేహిత
ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com



Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

## చదువుల తల్లికి ఆపద బాంధవుడు సురేష్ నాయక్



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆపద బాంధవుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేవాడు..ఇక్కడ, సరస్వతీ దేవి యొక్క పవిత్రతను, జ్ఞానాన్ని కాపాడే శక్తులు లేదా హయగ్రీవుడు వంటి దైవిక రూపాలను "ఆపద బాంధవుడు"గా విద్య, జ్ఞానానికి ఎటువంటి ఆటంకాలు (ఆపదలు) కలిగినా,వాటిని తొలగించి, విద్యార్థులను, విద్యావంతులను సరస్వతీ దేవినీ కాపాడుతున్న సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ చదువుకి ఎప్పుడు అండగా ఉంటా అంటూ మరొకసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రాములు తాండకి చెందిన బానోత్ మల్సుర్ కుమార్తె బానోత్ ప్రియ పంజాబ్ రాష్టం లోని డా.బి.ఆర్.అంబేద్కర్ ఎన్ ఐ టి జలంధర్ లో ఉచిత సీట్ సంపాదించి తను చదువుకుంటుంది. నిరుపేద కుటుంబం కావటం తో కాలేజీ నందు కట్టవలసిన కొన్ని ఫీజ్ లు కట్టలేక ఇబ్బంది పడుతు ఈరోజు కట్టటానికి చివరి రోజు కావటంతో సురేష్ నాయక్, ని ఫోన్ ద్వారా సంప్రదించి వారి పరిస్థితిని వివరించాగానే వెంటనే ఆ విద్యార్థినికి అవసరం అయినా 15,000/ రూపాయలు ఫోన్ పే ద్వారా పంపి చదువుని ఎట్టి పరిస్థితిలో ఆపొద్దు అని ఏ అవసరం అయినా తనకి సమాచారం ఇస్తే తన వంతుగా సహాయం చేయటానికి వెనకాడను అని మాట ఇచ్చారు. సురేష్ నాయక్ చేసిన సహాయానికి విద్యార్థిని, తన తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.



## కంగ్టిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ దినోత్సవం

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో సోమవారం నాడు సర్పంచ్ కృష్ణ ముదిరాజ్ అధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు అంజగౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజు అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా,నేడు తెలంగాణ ప్రగతి,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జై తెలంగాణ జై కేసీఆర్ అని నినాదాలు చేశారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి,గణపతి,ఉప సర్పంచ్,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బర్దిపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ వేడుకలు

**- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం**

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆదేశాల మేరకు బర్దిపూర్ ప్రధాన కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ తుకారాం, గ్రామ బీఆర్ఎస్ నాయకులు రమేష్ పాటిల్, నాగన్న పాటిల్,ఎం.రాజు,గుంజేటి ప్రవీణ్, సి.హెచ్.రాజేందర్,అలిగే ప్రేమ్‌కుమార్, ఎర్రోళ్ల గాయ్యప్ప,ఎర్రోళ్ల సుధాకర్, రియాజ్, గోపాల్,ఖదీర్, వడ్ల సిద్ధన్న, ఎంగిలి సంగ్రామ్,మాణిక్‌తో పాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రగతి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**- అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పట్టణంలోని ప్రగతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది .ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి,వారికి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని కొనియాడింది.202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ..విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# పుట్టిన ఊరుకు నయా పైసా తేని ముఖ్య నాయకులు ఉరివేసుకొని సావాలి

## బీఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

పెద్దేముల్ సొంత గ్రామానికి, పుట్టిన ఊరుకు ఎమ్మెల్యే దగ్గర నుండి నయా పైసా తీసుకురావడానికి చేతకాని ముఖ్య నాయకులు పెద్దేముల్ చౌరస్తాలో ఇక్కడ ఒకటి అక్కడ ఒకటి ఉన్న రెండు చెట్లకు ఉరివేసుకొని సావాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆరోపించారు.సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఆంధ్రవాళ్ళ చేతిలో అనచివేతకు గురైతున్నారని ఆలోచించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధన కోసమే మాజీ సీఎం అప్పట్లో టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు.గడిచిన 10 ఏండ్లలో మాజీ సీఎం కేసీఆర్ రైతుబంధు, ఉచిత కరెంట్, రూ.200 నుండి 2000 వరకు పెన్షన్లు ఇవ్వడమేగాక ఎవ్వరికి ఏమి బాధలు ఉన్నాయో తెలుసుకొని, ఎవ్వరికి ఏమి అవసరమో అవే పథకాలను అమలు చేశారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మండలంలో 13,14 చోట్ల బీఆర్ఎస్ సర్పంచులు గెలిస్తే తాండూరు ఎమ్మెల్యే నయా పైసా ఇవ్వకుండా రేపు గ్రామాల్లో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతారని అన్నారు.పెద్దేముల్ మండల ప్రజల మీద పెద్దగై మండల ప్రజలకు మేమున్నామని చెప్పుకొనే ముఖ్య నాయకులు ఎమ్మెల్యే పెద్దేముల్ గ్రామానికి రూపాయి ఇవ్వకున్నా ఇంకా ఎమ్మెల్యే సంక నాకుతూ ఉండడం సిగ్గుచేటని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు పెద్దేముల్ తాండాను బుద్దారం గ్రామంలో ఉన్నదని రాపించి, శిలాఫలకంపై అణగారిన వర్గానికి చెందిన పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నర్సింహులు పేరు రాపీయకుండా బుద్దారం సర్పంచు పేరు రాపించి ఏమి ముఖం పెట్టుకొని మండలంలో తిరుగుతావని ఆరోపించారు.ఇష్టం వచ్చినట్లు చేసి సర్పంచ్ పేరు రాయడానికి నీకు ఇష్టం లేకుంటే బుద్దారం గ్రామానికి అసలు రోడ్డే తెచ్చేదిలేకుండేనని, నీ పేరు నువ్వు రాసుకుంటే బాగుండేదని విమర్శించారు.10 సంవత్సరాలు ప్రజల కోసం ఆలోచించిన పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కొరుకొంటున్నారని ,రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని అన్నారు. బీఆర్ఎస్ హాయాంలో రైతుబంధు ద్వారా 75 లక్షల మందికి 73 వేల కోట్ల రూపాయలను ఒక్కరోజుల్లో వేసిన ఘనత, చరిత్ర మాదని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వంలో రైతుబంధు సరిగ్గా రావటం లేదు, రైతులకు ఉచిత కరెంట్ లేదని, ఇవన్నీ లేకుండా రాష్ట్రాన్ని ఏలా నడుపుతారని ఎద్దేవా చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పెద్దేముల్ గ్రామానికి రూపాయి తేవడానికి చేతకానీ నాయకులు చౌరస్తాలోని చెట్లకు ఉరివేసుకొని చావాలని అన్నారు. ఎస్సీ సోదరులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పి ఎక్కడు కూడా చేయలేదని, గతంలో సుమారు 73 మందికి దళిత బంధు మంజూరు కోసం పెడితే వాటిని క్యాన్సల్ చేయించారని అన్నారు. ప్రస్తుతం ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ఓట్ల అడగడానికి ఇండ్ల ముందుకు పోతే చెప్పులతో ప్రజలు కొట్టడానికి రెడీగా ఉన్నారని ఆరోపించారు.పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నర్సింహులు మాట్లాడుతూ..గతంలో తెలంగాణ ఎట్లా ఉండే సీఎం కేసీఆర్ అయ్యాక ఏలా అయింది అనేది ప్రజలకు తెలుసని, గతంలో ఉండే మూడు గంటల కరెంట్ ను 24 గంటల కరెంట్ గా మార్చి కంటి రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని అన్నారు.రైతుల బాధ తెలుసుకొని రైతులకు రైతుబంధు పథకం సంవత్సరానికి ఎకరాకు రూ.10 వేలు ఇచ్చారని అన్నారు.రోడ్ల పరిస్థితి బాగాలేకుంటే రోడ్లన్ని బాగుచేశారని అన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు ఇచ్చి చిన్న చిన్న గ్రామాలను, తాండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం పంచాయతీ ట్రాక్టర్లకు డిజీల్ కు పైసలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని,కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని,గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా కూడా ఇవ్వలేదని,కేంద్ర నిధులతో జీతాలు ఇచ్చుకోండి, గ్రామ పైసలతో గ్రామంలో పనులు చేసుకొండి అంటున్నదని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయి మళ్లీ సీఎం కేసీఆర్ అవుతారని అన్నారు. ఉపసర్పంచ్ డివై ప్రసాద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం

పక్కాగా వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నర్సింహులు, ఉపసర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై ప్రసాద్,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాకలి రంగయ్య, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ వెంకట్, మాజీ సర్పంచ్ కిషన్ రావు, మైనారిటీ సీనియర్ నాయకులు మహమ్మద్ శుబ్లి, పెద్దేముల్ గ్రామ వార్డు సభ్యులు అంజి, లక్ష్మణ్, బాయిమీది తాండ సర్పంచ్ జ్ఞానేశ్వర్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య, కుమ్మరి విఠల్,బోయిని నర్సింహులు, శ్రీనివాస్, చందర్,శ్రీనివాస్ గౌడ్, నర్సింహులు గౌడ్,ఈశ్వర్ గౌడ్,మాధవ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ ,స్వరాజ్ ,బ్యాగరి శ్రీనివాస్, విక్రమ్, పురుషప్ప, సుందరప్ప, చెట్లమీది రాంచెంద్రి, కిష్టప్ప, మల్లేషం, బ్యాగరి వెంకటయ్య, వెంకట్ , బందెప్ప, హీరాసింగ్,రమేష్,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఒకే ఇంటికి రెండు ఎస్సీ కార్పోరేషన్ లోన్లు ఇవ్వడం ఏంటి ?**

పెద్దేముల్ మండల కేంద్రంలో ఒకే ఇంటికి రెండు ఎస్సీ కార్పోరేషన్ లోన్లను ఇవ్వడం కరెక్ట్ కాదని బీఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆరోపించారు. పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై పెద్ద నర్సింహులు, అతని కుమారుడు మాజీ వార్డు సభ్యునికి ఒకే ఇంటిలో ఇద్దరికి రెండు ఎస్సీ కార్పోరేషన్ లోన్లను మంజూరు చేయడం సమంజసం కాదని, ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో ఆలోచించాలని అన్నారు. అంటే కేవలం లీడర్లు మాత్రమే ఎస్సీ కార్పోరేషన్ లోన్లు తీసుకోవాలా? సామాన్య నిరుపేద జనాలకు లోన్లు అవసరం లేదా? అని ప్రశ్నించారు. మొత్తం సుమారు 100 మంది దరఖాస్తు చేసుకొంటే అందులో ఒకే ఇంటికి రెండు లోన్లు ఇవ్వడం, లోన్లు ఇచ్చిన 8 మందిలో కొందరు లీడర్లే ఉండడం కరెక్ట్ కాదని, ఎమ్మెల్యే ఆలోచన చేసి ఆ లోన్లను రద్దు చేయాలని, సామాన్య నిరుపేద ప్రజలకు ఆ లోన్లను ఇవ్వాలని కోరారు.

## జనగణన–2027 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- పెద్దేముల్ మండల సెన్సెస్ ఆఫీసర్, మండల తహసీల్దార్ -వెంకటేష్ ప్రసాద్**

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జనగణన-2027 విధులను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కచ్చితత్వంతో నిర్వహించాలని పెద్దేముల్ మండల సెన్సస్ ఆఫీసర్,మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ సూచించారు. ఇటీవల పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన మొదటి దశ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా పెద్దేముల్ మండల సెన్సస్ ఆఫీసర్,మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ..జనగణన2027 కార్యక్రమాన్ని రెండు దశలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫేజ్-1లో ఇండ్ల జాబితా, ఇండ్ల గణన చేపట్టి గ్రామాల వారీగా మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు పూర్తి చేయనున్నామని అన్నారు.అదే విధంగా ఫేజ్-2లో కుటుంబాల వ్యక్తిగత వివరాల ఆధారంగా జనాభా గణన నిర్వహించనున్నామని అన్నారు.ఈ జనగణనలో సుమారు 34 ప్రశ్నలతో కూడిన వివరాలను నమోదు చేయడం జరుగుతుందని,అందులో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, ఇంటి స్థితిగతులు, ఆహార అలవాట్లు,చరాస్తులు, ఇంటర్నెట్ సౌకర్యం, మౌలిక వసతులు, కుల వివరాలు వంటి అంశాలు పొందుపరుస్తారని తెలిపారు.అయితే మతం ,భూముల వివరాలు నమోదు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఎన్యూమరేటర్ 200 ఇండ్లను సర్వే చేయాల్సి ఉండగా,ఒక సూపర్ వైజర్ 06 ఎన్యూమరేటర్ల పనిని పర్యవేక్షిస్తారని తెలిపారు. జన గణన 2027 లో మండలంలో ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు మొత్తం 78 మంది ఎన్యూమరేటర్లు, 13 మంది సూపర్ వైజర్లను కలిపి 91 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కానున్నారని తెలిపారు.శిక్షణ కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.మొదటి దశ శిక్షణ శనివారంతో పూర్తికాగా, రెండో దశ శిక్షణ వచ్చే నెల మే 2, 4, 5 తేదీల్లో పూర్తి చేస్తామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను అంచనా వేయడానికి, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడానికి, డీలిమిటేషన్‌కు ఈ జనగణన ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎన్యూమరేటర్లు సర్వేకు వెళ్లినప్పుడు తమను తాము పరిచయం చేసుకుని, కుటుంబ సభ్యులతో సౌమ్యంగా మాట్లాడాలని, ఏలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని కోరారు.




**హెచ్‌ఎల్‌ఓ యాప్ ద్వారా జనగణన – 2027 నిర్వహణ***


జనగణన-2027 ప్రక్రియను హెచ్ఎల్ఓ (హౌస్ లిస్టింగ్ అండ్ హౌస్ సెన్సస్ ఆపరేషన్) మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్‌లో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు పెద్దేముల్ మండల సెన్సెస్ ఆఫీసర్,మండల తహసీల్దార్ వెంకటేష్ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు పలు కీలక సూచనలు చేస్తూ హెచ్ఎల్ఓ యాప్‌ను అత్యంత జాగ్రత్తగా వినియోగించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ పబ్లిక్ వైఫై ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. ప్రతి ఎన్యూమరేటర్ ఒకే మొబైల్ నంబర్,ఒకే ఫోన్‌తో యాప్‌ను ఉపయోగించాలని సూచించారు.

జనగణనకు సంబంధించిన వివరాలు అత్యంత గోప్యమైనవని,వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించకూడదని హెచ్చరించారు. ఇతరుల మొబైల్ ఫోన్లు లేదా నంబర్లను ఉపయోగించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రతి సిబ్బంది తమ మొబైల్‌కు సంబంధించిన ఐఎంఈఐ నంబర్‌ను నమోదు చేసుకుని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, డేటా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జనగణన-2027ను సక్రమంగా నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ఎంతో కీలకమని మండల సెన్సెస్ ఆఫీసర్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ 2027 ఫీల్డ్ ట్రైనర్ లు సంతోష్‌కుమార్, రవీందర్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది మహేష్,లక్ష్మణ్, అనంతయ్య,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గోమాత సంరక్షణకు చట్టబద్ధ రక్షణ కోరుతూ భారీ సంతకాల సేకరణ

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గోమాత సంరక్షణకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని కోరుతూ పెద్దేముల్ మండలంలో విస్తృత స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు, భక్తులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందించి తమ మద్దతును తెలియజేశారు.సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాలను నాలుగు విడతలుగా సిద్ధం చేసి, మండల తహసీల్దార్ ద్వారా భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు గవర్నర్‌లకు పంపించారు. వినతిపత్రాల్లో గోమాత సంరక్షణకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన కఠిన కేంద్ర చట్టం అమలు చేయాలని, గో సంరక్షణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా గోమాతకు "రాష్ట్ర మాత" లేదా "జాతీయ దేవత" హోదా ఇవ్వాలని కోరారు. గోవుల అక్రమ రవాణా, వధపై కఠిన చర్యలు తీసుకోవాలని, గో ఆధారిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో తెలంగాణలో గోవుల వధపై సంపూర్ణ నిషేధం అమలు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో గోశాలలు ఏర్పాటు చేయాలని, గోవుల కోసం అంబులెన్స్ సేవలు, వైద్య సదుపాయాలు కల్పించాలని వినతిపత్రాల్లో పేర్కొన్నారు.అలాగే పాఠశాలల్లో గో విజ్ఞానం బోధనను ప్రవేశపెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సమాచార సేకరణ టోలి సభ్యులు నాడేపల్లి రామ్ సాగర్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు బస్వరాజ్, చాకలి శేఖర్, అశోక్, వేదంత చారి, చాకలి రవి, పరిపూర్ణ చారి,బన్నీ, శ్రీకాంత్, రాజు, అభి, వెంకటేష్, ఉమేష్ గోపాల్, బోయిని రాజు, తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాత సంరక్షణ కేవలం ఆధ్యాత్మిక అంశమే కాకుండా వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణకు కూడా కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని గో సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



Note: This is a computer generated Statement for information of the candidate.

NATIONAL EDUCATION SOCIETY FOR TRIBAL STUDENTS (NESTS)
RESULTS FOR TELANGANA EKALAVYA MODEL RESIDENTIAL SCHOOLS SOCIETY

| | |
|---|---|
| Hall Ticket No: | 6261302037 |
| Name of the Candidate: | GUGULOTH VEEKSHITH |
| Father's Name: | GUGULOTHU RAMESH |
| Mother's Name: | GUGULOTHU LAKSHMI |
| Caste as mentioned: | ST |
| Gender: | Boy |
| Contact no. of student: | 9441003114 |
| Result: | Selectd In-1018-TGEMRS- SEEROLE-For Phase-I |
| School Address: | EMRS Seerole (V), Kuravi(M), Mahabubabad Dist, Telangana Dist,contact no 6303501882 |
| Joining Period: | The candidate should report from 27.04.2026 to 07.05.2026 from 10:00 AM to 5:00 PM (in all working days) for phase-I |
| The List of documents to be produced at the time of Admission in class VI: | • Date of birth certificate<br>• Income certificate<br>• Domicile / Reservation Category certificate<br>• Disability Certificate, if applicable<br>• Report Card of 5th class<br>• Medical Certificate / Fitness Certificate<br>• Transfer Certificate / School Leaving Certificate<br>• Admission slip (Downloaded from Website)<br>• Hall Ticket |




## తలసేమియాపై గెలిచాడు.. విద్యలోనూ మెరిశాడు

**- ఏకలవ్య పాఠశాలలో సీటు సాధించిన 'వీక్షిత్'**

**నరసింహులపేట,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విధి ఆడిన వింత ఆటలో ఆ బాలుడు పదేళ్లుగా ప్రాణాపాయ స్థితిని ఎదుర్కొన్నాడు. ఒకవైపు ప్రాణాంతక తలసేమియా వ్యాధి, మరోవైపు అత్యంత భారమైన బోన్ మ్యారో సర్జరీ.. ఇవన్నీ ఒక ఎత్తయితే, వాటన్నింటినీ తట్టుకుని చదువులో రాణించడం మరో ఎత్తు.తన పట్టుదలతో నరసింహులపేటకు చెందిన గుగులోతు వీక్షిత్ అనే బాలుడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (సీరోల్) ప్రవేశ పరీక్షలో సీటు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.


**వివరాల్లోకి వెళ్తే..**

స్థానిక నరసింహులపేట మండలానికి చెందిన గుగులోతు రమేష్ లక్ష్మీ దంపతుల కుమారుడైన వీక్షిత్, పుట్టినప్పటి నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవలే అతనికి బోన్ మ్యారో సర్జరీ జరిగింది. ఆ ఆపరేషన్ వల్ల కలిగే శారీరక ఇబ్బందులను లెక్కచేయకుండా, తన ఆత్మవిశ్వాసంతో 5వ తరగతి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యాడు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, కురవి మండలంలోని సీరోల్ ఏకలవ్య పాఠశాలలో సీటు కైవసం చేసుకున్నాడు.వ్యాధిని జయించి, విద్యా రంగంలో విజయం సాధించిన వీక్షిత్ ఇప్పుడు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా వీక్షిత్ తల్లిదండ్రులు మాట్లాడుతూ..తన కుమారుడి ధైర్యమే తమకు కొండంత అండని, భవిష్యత్తులో వాడు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. వీక్షిత్ విజయం పట్ల మండల ప్రజలు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్ రెడ్డి

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డిని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టులు తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరిస్తుందని తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ధరణి వల్ల రైతులు నష్టపోయిన విషయాన్ని వివరించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## నాగల్గిద్దలోనే కస్తూర్బా గాంధీ పాఠశాల కొనసాగించాలి

**- కేవీపీఎస్ నాయకుడు గణపతి డిమాండ్**

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలంలో మంజూరైన కస్తూర్బా గాంధీ పాఠశాలను నాగల్గిద్దలోనే కొనసాగించాలని కేవీపీఎస్ నాయకుడు కర్పణ గణపతి డిమాండ్ చేశారు.గత ఐదు సంవత్సరాలుగా ఈ పాఠశాల నారాయణఖేడ్‌లో నడుస్తోందని పేర్కొంటూ..విద్యార్థుల సౌకర్యార్థం నాగల్గిద్దలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు ఈరోజు ప్రజావాణిలో ఎంఆర్ఓ సంగ్రామ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాఠశాల నాగల్గిద్దలో ఉంటే విద్యార్థులకు రవాణా ఖర్చులు తగ్గి,మౌలిక సదుపాయాలు సులభంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.




## భూపతిపూర్‌లో హిందూ సమ్మేళన కార్యక్రమం

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** హిందూ సమ్మేళనంకై హిందూ బంధువులందరికీ ఆహ్వానం తెలుపుతూ..ఈ కార్యక్రమంలో బృంద భజనలు, గోపూజ మరియు హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం రోజున సాయంత్రం 6 నుండి 9గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆశీర్వచన ప్రసంగం సీతారామాచార్య,వడుగనంబి పీఠం ప్రధాన వక్త: ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా సంఘచాలక్ మహిళా వక్త: జిట్టవేణి మౌనిక వి హేష్ పి లీగల్ అడ్వైసర్ ప్రసంగిస్తారని తెలిపారు.హిందూ బంధువులందరం కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఏపీ కార్యక్రమాణంతరం భక్తులందరికీ అర్చకులు వెంకట కృష్ణ, రమణ సహకారంతో అల్పాహారం ఏర్పాటు ఉంటుందని అలాగే మహిళా భక్తులకు గోమాత ప్రతిమలు ఏనుగు ముత్యం రెడ్డి మాజీ పాక్స్ ఛైర్మెన్ సహకారంతో అందించబడునని భూపతిపూర్ హిందూ సమ్మేళన సమితి వారు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ప్రభుత్వం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- పెద్దేముల్‌లో 19 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- లబ్ధిదారుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయొద్దని అధికారులకు హెచ్చరిక
- అధికారులు ఎవరైనా కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల కోసం డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచన చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 19 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..పేదింటి ఆడపడుచుల వివాహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, భూముల, సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కాకుండా కేవలం హామీలకే,జిరాక్స్ లకే పరిమితమైందని ఆరోపించారు. ప్రతి నిరుపేద కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మంజూరు కోసం లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను త్వరితగతిన మంజూరు చేసి పేదలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ నాయక్,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి,పెద్దేముల్ సర్పంచ్ డివై చిన్న నర్సిములు, తింసాన్ పల్లి సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్,ఓమ్లానాయక్ తండా, కందనెల్లి, నాగులపల్లి,ఇందూరు, తట్టేపల్లి గ్రామాల సర్పంచులు సుమిత్ర రాథోడ్,భూమే యాదమ్మ, నాగిరెడ్డి, వెంకటేష్ ముదిరాజ్,నారాయణ గౌడ్,టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎండీ.రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింహులు, మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రారం మహిపాల్ రెడ్డి, నల్ల ఎల్లారెడ్డి,మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి,విద్యా సాగర్,డివై నర్సిములు, నాగులపల్లి శేఖర్,ఆనందం చారి, గోపాల్పూర్ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి,ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్,వివిధ గ్రామాల లబ్ధిదారులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎక్కడ..?

- లబ్ధిదారునికి న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ.. అధికారులపై మండిపాటు

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పటికీ లబ్ధిదారునికి అందకపోవడం తీవ్ర వివాదానికి దారి తీసింది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కోల్కొంద గ్రామానికి చెందిన నవాబ్ రాఘవేందర్ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనప్పటికీ, ఇప్పటివరకు చెక్కు అందకపోవడంతో గురువారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి,కోల్కొంద గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి లతో కలిసి అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు లబ్ధిదారునికి అందకపోవడం వెనుక ఏమి జరుగుతోందని ప్రశ్నించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీలో జరిగిన అనుమానాస్పద వ్యవహారాలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధితునికి తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘాన్ని కోరారు.ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్న ఈ నేపథ్యంలో, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన గ్రామ అధ్యక్షులు గున్నెల్లి అమృత్
- పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని న్యాల్కల్ మండలం రత్నాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రత్నపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గున్నెల్లి అమృత్ పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గున్నెల్లి అమృత్ మాట్లాడుతూ..పదేళ్లపాటు టిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం కృషిచేసి, రైతులకు,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందన్నారు. రెండున్నరెండ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు.కార్యక్రమంలో రత్నాపూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గున్నెల్లి అమృత్,గ్రామ సర్పంచ్ పవిత్ర జార్జ్, ఉపసర్పంచ్ చాకలి శంకర్,బిఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు మహేష్ కుమార్,రవి కుమార్,చిమ్మోడ్ సంగప్ప, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లెగుట్ట తాండలో గృహప్రవేశం..
# కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇజ్రా చిట్టెంపల్లీ అనుబంధ గ్రామం పల్లెగుట్ట తాండలో నిర్వహించిన జాటోత్ శంకర్ నాయక్ (బొట్య) గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్‌లను బోట్య నాయక్ సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యత, అభివృద్ధి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి శుభకార్యాలు సమాజంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పుతాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్, మహేందర్ చారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, సర్పంచ్



మోహన్, వెంకటరెడ్డి, రామ్ సింగ్, శ్రీను తదితరులు పాల్గొని గృహప్రవేశం సందర్భంగా గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుక గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య సాగి, నాయకులు - కార్యకర్తల మధ్య ఐక్యతను ప్రతిబింబించింది.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఊరెంటి తండా సర్పంచ్ సువర్ణధన్ సింగ్

- దేవాలయానికి స్లాబ్ నిర్మాణం పూర్తి
- శ్రీ జగదాంబ భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరానికి సౌకర్యం
- ఊరేంటి తండా గ్రామ ప్రజల్లో ఆనందం

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ మండల పరిధిలోని ఊరెంటి తండా గ్రామంలో గ్రామపంచాయితీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గ్రామ సర్పంచ్ సువర్ణ ధన్ సింగ్ నెరవేర్చారు.ఊరెంటి తండా గ్రామంలోని శ్రీ జగదాంబ భవాని మాత, శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరానికి స్లాబ్ నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దేవాలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం పట్ల స్థానికులు సర్పంచ్‌ను అభినందించారు.ఈ స్లాబ్ నిర్మాణంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలగనున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రతన్ సింగ్,వార్డు సభ్యులు స్వరూప గోపాల్,లాలి బాయి తుకారాం,మాజీ ఎంపీటీసీ హరిసింగ్,మాజీ సర్పంచ్ టొప్యా,డాకు నాయక్,రాథోడ్ గోపాల్, చవాన్ గోపాల్,చవాన్ రాంసింగ్,మాజీ మెంబర్ గోపాల్,రవి కుమార్,లక్ష్మి బాయి,అనితా బాయి,ముత్యాలీ బాయి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అండ

- బీబీపేట్‌లో పరామర్శ..తక్షణ సాయం,ప్రభుత్వ సహాయం హామీ

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కల్హేర్ మండలంలోని బీబీపేట్ గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాద బాధితులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతో పాటు సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి కూడా ఉన్నారు.గ్రామానికి చెందిన కాంద్రపల్లి సుశీల భర్త సాయిలు నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైందని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఎమ్మెల్యే తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కుటుంబ పోషణకు ఇబ్బంది కలగకుండా బియ్యం, పప్పులు వంటి నిత్యావసర సరుకులను స్వయంగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని,ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. “ప్రమాదవశాత్తు ఇల్లు కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకోవడం మనందరి బాధ్యత. బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం,” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండు స్వప్న మోహన్ మాజీ జడ్పీటీసీ,గ్రామ సర్పంచ్ సాయిలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఆత్మహత్య చేసుకున్న రైతు మాధవ రావు కుటుంబానికి
# న్యాయం చేస్తామనీ భరోసా

- రికార్డులను పరిశీలించిన అధికారులు

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని గజుల్‌పాడ్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న రైతు మాధవరావు పాటిల్ ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన మాధవరావు పాటిల్ తన సొంతమైన భూమి సుమారు 8 ఎకరాలు 25 గుంటల వ్యవసాయ భూమి,గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధరణి పోర్టల్ చట్టం అమలులో భాగంగా,అదే గ్రామానికి చెందిన కిషన్ రావు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ అయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ సమస్య గురించి గ్రామ పెద్దలతొ మండల అధికారులతో చర్చించిన చైర్మన్ మరియు ఎమ్మెల్యే తన భూమిని తిరిగి తన పేరుపై నమోదు చేయించుకోవడానికి మాధవరావు పాటిల్ గత 9 సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరం.ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు,అప్పటి ఎమ్మార్వోగా పనిచేసిన రాజయ్య మరియు వీఆర్వో మల్లేశం నిర్లక్ష్యం ,అక్రమాలు కారణంగా తమ భూమి ఇతరుల పేరుకు మారిందని ఆరోపిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లీగల్ ఇంపార్టెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లిఫ్స్) సంస్థ అధ్యక్షులు భూమి సునీల్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య ఈరోజు మాధవరావు పాటిల్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గ్రామ పెద్దలతో భూమి వివాదంపై చర్చించి,సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్





అస్తవ్యస్తంగా ఉండటం వల్లే ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని మండిపడ్డారు. తదుపరి,వారు మండల ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి భూమి రికార్డులను పరిశీలించారు.మాధవరావు పాటిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ ఘన మద్దతు

- ప్రభుత్వంపై మండిపడ్డ గుజ్జరి మహేందర్

**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించారు. కార్మికుల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటానికి బీఎస్పీ బలంగా అండగా నిలిచింది.ఈ సందర్భంగా బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు గుజ్జరి మహేందర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.“ఆర్టీసీ కార్మికులు ప్రజలకు సేవలందించే వెన్నెముకలాంటివారు. అలాంటి వారిని ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వారి డిమాండ్లను నెరవేర్చాలి” అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులతో పాటు బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ అమీర్,జిల్లా అధ్యక్షుడు దండు వెంకట్ ,ఉపాధ్యక్షుడు తలారి రాజేష్, కోశాధికారి ప్రవీణ్,తాండూర్ అధ్యక్షుడు కృష్ణ తదితర నాయకులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని బీఎస్పీ నాయకులు హెచ్చరించారు. ప్రస్తుతం వికారాబాద్‌లో ఆర్టీసీ సమ్మె రాజకీయ వేడి రేపుతూ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతోంది.



## మోమిన్‌పేట్‌లో ఘనంగా బీఆర్ఎస్
# 26వ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరణ

**మోమిన్‌పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోమిన్‌పేట్‌లో పార్టీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకట్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాలు చారిత్రాత్మకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల హక్కుల కోసం పార్టీ మరింత బలంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై పార్టీకి తమ మద్దతును తెలియజేశారు.

క్యూఆర్ కోడ్ మోసాలకు

## అప్రమత్తంగా ఉండండి

- మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నుల చెల్లింపుల పేరుతో క్యూఆర్ కోడ్‌లు పంపి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సూచించారు. తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు క్యూఆర్ కోడ్‌లు పంపిస్తూ డబ్బులు చెల్లించాలని కోరుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన



తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని స్పష్టం చేశారు. వ్యాపారులు, గృహ యజమానులు ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నులు చెల్లించే సమయంలో తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా అధికారిక సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎటువంటి అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



సకల దేవతా స్వరూపమైన గోమాతను

## జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

- స్థానికంగా గోవులకు గోశాలలను ఏర్పాటు చేయాలి
- గో ఆరాధన పేరుతో వేలాది సంతకాల సేకరణ
- కోటగిరి,పోతంగల్ ఎమ్మార్వో, సర్పంచ్లకు వినతి పత్రాలు అందజేత



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

సకల దేవతా స్వరూపమైన గో మాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలనీ.గోవధ నిషేధం దేశ వ్యాప్తంగా అమలు కావాలనే లక్ష్యంతో రాజస్థాన్ కు చెందిన నంది బాబా నీలమణి వృషబ్ దేవ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా గోసంరక్షణ అభియాన్,గోసన్మాన్ అభియాన్ పేరుతో గోఆరాధన ఉద్యమం కొనసాగుతోంది. సోమవారం నాడు గోఆరాధన దినోత్సవం సందర్భంగా కోటగిరి, పోతంగల్ మండల కేంద్రంలో గోసేవకులు గోమాతాకు ప్రత్యేక పూజలు చేసి విఠలేశ్వర ఆలయం నుంచి మండల కేంద్రంలోని పురవీధుల గుండా డీజే పాటలు,భజనలతో గోమాత నినాదాలతో ఊరేగింపుగా కోటగిరి, పోతంగల్ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని స్థానిక ఎమ్మార్వోలకి గోమాతకు జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నివారించాలని,స్థానికంగా ఉన్నటువంటి గోవులకు గోశాలలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు.తదనంతరం కోటగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బర్ల మధుకర్ కి గోసేవకులు కలిసి కోటగిరి కేంద్రంగా గోశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.అలాగే ఉమ్మడి మండలాల ప్రజానికం ద్వారా సేకరించిన వేలాది సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రాలను జిల్లా కలెక్టర్,రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్,ప్రధానమంత్రి,రాష్ట్రపతిలకు పంపించడం జరుగుతుందని గోసేవకులు తెలియజేశారు.ఈ గో సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి గో ఆరాధన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ గోపరిరక్షణకు కట్టుబడి ఉండాలని పలువురు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వామీజీలు,గోసేవకులు,గోరక్షకులు, గోభక్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక రాష్ట్ర సాధనకై ఏర్పడిన ఉద్యమ పార్టీ బీఆర్ఎస్

- తెల్ల రవి కుమార్
- కోటగిరిలో భారతీయ రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రత్యేక రాష్ట్రం సాధనకై ఏర్పడిన ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కోటగిరి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెల్ల రవి కుమార్ అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బీఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో పార్టీ గద్దె వద్ద ఏం.డీ సమీర్ బీఆర్ఎస్ జండాను ఎగరవేసి మండల ప్రజలు,కార్యకర్తలకు భారతీయ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్ష లను తెలియజేశారు.ఈ సందర్భంగా తెల్ల రవి కుమార్ మాట్లాడుతూ. స్వరాష్ట్ర సాధన కోసం 2001 నుండి ఒంటరిగా ప్రయాణం మొదలుపెట్టి తన అత్యున్నత పదవులను కూడా లెక్కచేయకుండా తృణప్రాయంగా వదిలిపెట్టి తెలంగాణ ఉద్యమానికి శంఖారావం పూరించి నిర్విరామ పోరాటంలో భాగంగా ఢిల్లీ పెద్దల మెడలు వంచి స్వరాష్ట ఆకాంక్షను నెరవేర్చిన మహాయోధుడు, మహా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొనియాడారు.అటువంటి మహానీయుడు స్థాపించిన పార్టీ నేడు 25 వసంతాలు పూర్తిచేసుకు ని 26 వ వసంతాలలోకి అడిగిడుతున్న శుభ సందర్భంగా కోటగిరి మండల కార్యకర్తలకు,నాయకులకు, ప్రజాప్రతినిధులకు,బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.పదేళ్లపాటు సుదీర్ఘంగా అధికారంలో ఉండి మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకానికి అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచి దేశానికి గర్వించదగ్గ రాష్ట్రంగా నిలిపిన మహానేత కేసిఆర్ అని అన్నారు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ బలహీన పాలనకు ప్రజలు పెదవి విరుస్తున్నారని. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బహిరంగంగా ప్రజలు వ్యక్త పరుస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఐకమత్యంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఫారుక్,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ బొట్టే గజేందర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కప్ప సంతోష్,వార్డు సభ్యులు అంబటి గంగా ప్రసాద్ గౌడ్,నజీర్,గగన్,నాయకులు కన్నం సాయిలు,తేల చిన్న అరవింద్, యోగేశ్వర్ గుప్తా,సుద్దులం విజయ్, మహేష్ రెడ్డి,హాస్కుల రవి,మామిడి శవేష్,గంగాధర్,హాస్కుల గంగారం, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధరణి లోపాలతో లక్షలాది రైతులకు నష్టం

- గత ప్రభుత్వంపై మండిపాటు
- రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాల కారణంగా లక్షలాది మంది రైతులు నష్టపోయారని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో అప్పటి ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనను సరైన ప్రణాళిక లేకుండా తొందరపాటుగా నిర్వహించడంతో అనేక అక్రమాలకు అవకాశం కలిగిందని ఆరోపించారు.ఈ ప్రక్రియలో జరిగిన తప్పిదాల వల్ల రైతులు తమ భూముల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఆ సమయంలో ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించిన నాయకులు సరైన పర్యవేక్షణ చేయలేకపోవడంతో రికార్డుల్లో గందరగోళం ఏర్పడిందని విమర్శించారు.భూముల విషయంలో రైతులు చిన్న భాగం కూడా వదులుకోరని,అలాంటి పరిస్థితుల్లో జరిగిన పొరపాట్లు వారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం అమల్లోకి వచ్చి ఏడాది గడిచినా కొన్నిచోట్ల అధికారుల నిర్లక్ష్యం, మరికొన్ని చోట్ల జాప్యం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.



## కలెక్టరును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరును ఎమ్మెల్యే కోరారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి,కౌన్సిలర్ రాజు, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్,మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని ముప్పారంలో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.సోమవారం ఉదయం నుంచే బీరప్పకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ జాతరకు వచ్చే వివిధ గ్రామాల భక్తులకు సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేసినట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. పోతురాజుల విన్యాసాలు శివసత్తుల ఆటలు లతో ప్రాంగణమంతా పండుగ వాతావరణన్ని నెలకొల్పింది.

బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం... కేసారం గ్రామంలో

## ఉత్సాహభరిత వేడుకలు


**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేసారం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరియు సీనియర్ నాయకుడు అబ్బాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి,పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో సాయన్న, ప్రవీణ్,శ్రీను,ఫయాజ్,శ్రీకాంత్,అశోక్, ఆగమయ్య,బిక్షపతి,సుకుమార్,ఇమ్రాన్, బీరప్ప,మహేష్ తదితరులు పాల్గొన్నారు





## నూతన బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గఓ కంగ్టి మండల పరిధిలోని ముకుంద్ నాయక్ తండా పంచాయతీ పరిధిలోని వాచు నాయక్ తండా గ్రామానికి నూతన బీటీ రోడ్డు పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఇది తడ్కల్ మెయిన్ రోడ్డు నుండి వాచు నాయక్ తండా వరకు (ఆర్.అండ్.బి) ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి సరైన రహదారి సౌకర్యం లేక తండా వాసులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,యుద్ధ ప్రాతిపదికన ఈ నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం తండా పెద్దలు ప్రజలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ..ఈ తాండ ఏర్పడిన నాటినుండి ఈ తాండాకు రోడ్డు సౌకర్యం లేదు గతంలో మీ నాన్న కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా తండా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు ఇప్పుడు మీరు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మాకు రోడ్డు మంజూరు చేసినందుకు తండా వసూలు ఆనందంతో ఎమ్మెల్యే కి ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముకుంద నాయక్ తండా సర్పంచ్ ప్రకాశ్, మాజీ జెడ్పీటీసీ సర్దార్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శివరాథోడ్,ప్రకాశ్ రాథోడ్,కుర్తే శ్రీనివాస్ రెడ్డి ,మహిపతి, మోగులప్పా,మనోజ్ పాటిల్,లోండే నర్సింలు, మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు,మండల పార్టీ నాయకులు,(ఆర్.అండ్.బి)అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మైక్రో ఫైనాన్స్ పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించి

## బాధిత గిరిజనులకు న్యాయం చేయాలి





- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్ లు డిమాండ్

అమాయకులైన గిరిజనులకు అధిక వడ్డీల ఆశ చూపి వందల కోట్ల రూపాయలను వసూలు చేసిన మైక్రో ఫైనాన్స్ పెట్టు పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సీబీసీఐడీ విచారణకు ఆదేశించి నష్టపోయిన బాధ్యత గిరిజనులకు న్యాయం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో కొంతమంది ఏజెంట్లు అమాయక గిరిజనులకు అధిక వడ్డీల ఆశ చూపి వందల కోట్ల రూపాయలను వసూలు చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ఇందులో కొంతమంది పలుకుబడి కలిగిన రాజకీయ నేతలు, బడా బాబులు ఉన్నట్లు తెలుస్తున్నదన్నారు. గత కొన్ని నెలలుగా గిరిజన తండాలలో మైక్రో ఫైనాన్స్ పేరుతో గిరిజనుల నుండి వసూలు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు కానీ, పోలీసు వ్యవస్థ గాని వారిని నివారించకపోవడం వల్లనే బాధిత గిరిజనులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే గత నెల రోజులు కాలంలోనే నలుగురు గిరిజనులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండ మిర్యాలగూడ హాలియా చుట్టుపక్కల తండాలల్లో బాలాజీ నాయక్, రమావత్ మధుతో పాటు కొంతమంది కలిసి ఒక్కొ తండా నుండి కోటి రూపాయల నుండి 60 కోట్ల రూపాయల వరకు వసూలు చేసినట్లు బాధిత గిరిజనులు ఆరోపిస్తున్నారని అన్నారు. చైన్ లింకు ద్వారా వసూలు చేసిన మైక్రోస్ ఫైనాన్స్ డబ్బులు నష్టపోయిన గిరిజనులకు తిరిగి ఎవరూ ఇస్తారో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో బాధిత గిరిజనులు ఉన్నారన్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడెక్కడ వస్తువులు చేశారో వాటన్నిటిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిబిసిఐడీ విచారణకు ఆదేశించాలని, వసూలు ఏజెంట్ల ఆస్తులను స్వాధీనం చేసుకొని వారి బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్ లో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర గిరిజన సంఘాల సంఘాలను సంప్రదించి నిజ నిర్ధారణ కమిటీ గా ఏర్పడి బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలంగాణ గిరిజన సంఘం బాధితుల పక్షాన ఉండి పోరాడుతుందని అన్నారు.

అభివందనములతో..
ఆర్.శ్రీరాం నాయక్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ గిరిజన సంఘం



## "డ్రగ్స్ ముప్పు..యువత భవిష్యత్తుపై కత్తి"

- మోమిన్ పేట్ లో ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు

మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మోమిన్పేట్ గ్రామంలోని రైతు వేదికలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రగ్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతూ యువతను తీవ్రంగా దెబ్బతీస్తోందని, ఇది వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబాలపై, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని, యువత తమ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.అలాగే సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే ఈ సామాజిక సమస్యను సమూలంగా నిర్మూలించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఓ.సహదేవుడు,మోమిన్ పేట్ ఎంపీడీవో సృజన సాహిత్య, వ్యవసాయ అధికారి రామకృష్ణ రెడ్డి,ఏపీఎం,శంకరయ్య సబ్ఇన్స్పెక్టర్ భరత్ భూషణ్ గ్రామ సర్పంచ్ సంధ్యా సుభాష్ తదితరులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై వివరించారు.ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు.వివిధ గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా డ్రగ్స్‌పై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, సమాజాన్ని రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరాన్ని అధికారులు పునరుద్ఘాటించారు.



బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం_ _ _

## టిఆర్ఎస్ నాయకులు

- పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లాదుర్గం మండల పలు గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అల్లాదుర్గం మండలం పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంల పలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ ఈపట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు శుభాకాంక్షలు తెలుపుకుని,పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.